ప్రజాశక్తి

గురువారం 30 నవంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఖనిజ శక్తి యోజనకు... నిధుల కొరత

- 2020నుంచి పంచాయతీలకు నిలిచిన అనుమతుల మంజూరు
- రూ.కోట్ల అభివృద్ధి పనులకు అంతరాయం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యాన పంచాయతీలకు రావాల్సిన నిధులకు అనుమతులు లభించడం లేదు. విశాఖ జిల్లాలో ఖనిజ శక్తి కార్యాచరణ యోజన కింద మైనింగ్ జరిగిన చోట ప్రభావిత గ్రామాల్లో అభివృద్ధి కోసం ఖర్చు చేసే నిధుల అనుమతి 2020 సంవత్సరం నుంచీ నిలిచిపోయింది. జిల్లాలో 79 పంచాయతీలున్నాయి. 10 మండలాల్లో మైనింగ్ కార్యకలాపాలు సాగుతున్నాయి. ప్రతి మైనింగ్ కార్యక్రమంపైనా పంచాయతీకి 30శాతం సూయేజ్ వసూలు జరగాల్సి ఉంది. 2018, 2019 సంవత్సరాల్లో సుమారు రూ.9.46 కోట్లు ఖర్చు జరిగింది. ఎక్కడైనా మైనింగ్ అంటే గనుల తవ్వకం, బాంబుల ద్వారా క్వారీలను బద్దలు కొట్టే కార్యక్రమం సందర్భంగా నష్టపోయిన గ్రామాలను 10 కి.మీ పరిధిలో పూర్తిగా, 25 కి.మీ పరిధిలో పాక్షికంగా నష్టపోయినట్లు ప్రభుత్వం గుర్తిస్తుంది. ఆ గ్రామాల్లో రహదారులు, కాలువలు, ఇతర మౌలిక వసతులు, బయో టాయ్‌లెట్‌లు, నీరు, కరెంట్ వంటి సదుపాయాలను ఏర్పాటుచేయాల్సి ఉంది. 2020 సంవత్సరంలోపు 78 పనులు పనులు జరిగాయి. మైనింగ్ ఎఫెక్టెడ్ ఏరియాలను జిల్లా పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో గుర్తిస్తారు. 2020 నుంచి నిధులు ఆగిపోయాయి. దీంతో పంచాయతీల్లో పలు రకాల పనులు నిలిచిపోయాయి. రూ.6.69 కోట్లు పనులకు అనుమతులను కూడా మంజూరు చేయడమే కాకుండా బిల్లులు పెండింగ్ లేకుండా చేసే దిశగా విశాఖ జిల్లా పంచాయతీ అధికారులు పనుల కోసం తాజాగా అనుమతిచ్చారు. కానీ ఈ నిధులకు ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ ఇంతవరకూ లేదు.

నిధుల్లేక నీరసిస్తున్న పంచాయతీలు..

అభివృద్ధికి గ్రామాలే పట్టుగొమ్మలుగా చెప్పుకునే దేశంలో వాటి అభివృద్ధి కుంటుపడుతుందన్న విమర్శలు నానాటికీ పెరిగిపోతున్నాయి. స్థానిక సంస్థలకు నిధుల విషయంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. గ్రామ పంచాయతీలకు ఆర్థిక ఆధారమైన మైనింగ్ కార్యకలాపాలతో 30శాతం నిధులను సమకూర్చుకోవడం అనేది ముఖ్యమైనది. మైనింగ్ యథాతథంగా సాగిపోతున్నా స్యూయేజ్ శాతం నిధులు రావడం లేదు. రోడ్డు ఊడ్చాలన్నా, కాలువలో పేరుకుపోయిన చెత్త తీయాలన్నా, రక్షిత మంచినీరు అందించాలన్నా, కరెంట్ స్తంభాలు వేయాలన్నా గ్రామ పంచాయతీ పరిధిలో అన్నిటినీ ప్రభుత్వమే అంటే పంచాయతీయే చూడాలి. కానీ పంచాయతీల వాటాలను ప్రభుత్వం దిగమింగడంతో ఆర్థికంగా పంచాయతీలు కునారిల్లిపోతున్నాయి. కొద్దో గొప్పో జరిగే మైనింగ్ కార్యకలాపాల నిధులను సక్రమంగా వెనక్కి ఇచ్చే పరిస్థితి ఉండడం లేదు. దీంతో ఎన్నికైన సర్పంచులు అధికారం ఉన్నా అర్థబలం లేక చేసేందుకు పని ఉన్నా చేతులెత్తేస్తున్న పరిస్థితులు అంతటా నెలకొన్నాయి.

ఫ్లాటెడ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన

రూ.7.57 కోట్లతో పెదగంట్యాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఏర్పాటు

శంకుస్థాపనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మల్లికార్జున తదితరులు

ప్రజాశక్తి-విశాఖపట్నం

క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా రూ.7.57 కోట్లతో పెదగంట్యాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిధిలో నిర్మించనున్న ఎఫ్ఎఫ్‌సి (ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు)కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో పలు పరిశ్రమల ప్రారంభోత్సం, శంకుస్థాపన సందర్భంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వర్చువల్‌గా ఈ కార్యక్రమం చేపట్టారు. 1.22 ఎకరాల స్థలంలో నిర్మించనున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సుకు ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అనుమతులు మంజూరయ్యాయి. ఈ ప్రాజెక్టుకు కేంద్రం 70 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం వ్యయం సమకూర్చనున్నాయి. స్థానిక కలెక్టరేట్ వీసీ హాలులో ఏర్పాటు చేసిన నమూనా శిలాఫలకాన్ని వర్చ్యువల్ విధానంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పరిశ్రమల శాఖ జీఎం గణపతి, ఐలా కమిషనర్ జయచంద్ర, ఏపీఐఐసీ అధికారులు, పలువురు పారిశ్రామిక వేత్తలు భాగస్వామ్యమయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, కాంప్లెక్సు ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను త్వరితగతిన కల్పించాలని, సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అంతర్గత రోడ్లు, డ్రెయిన్లు, నీటి వసతి, ఇతర సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గ్యాస్ లీక్ ఘటనలో నలుగురూ మృతి

▸ వార్త మెయిన్‌లో..

స్టేడియాలను ప్రయివేటీకరించొద్దని ఆందోళన

▸ వార్త మెయిన్‌లో..

వచ్చే ఎన్నికల్లో విశాఖ నుంచే పోటీ : వివి.లక్ష్మీనారాయణ

▸ వార్త మెయిన్‌లో..

కొరియర్ బోయ్‌లతో గంజాయి రవాణా : సిపి

▸ వార్త 2లో..

నండూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అజశర్మ, పద్మనాభరాజు తదితరులు

కార్మిక వర్గ పోరాటాలను ఉధృతం చేయాలి

సిఐటియు జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి అజశర్మ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ప్రభుత్వరంగ పరిశ్రమలను, కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం పోరాటాలను ఉధృతం చేయడమే నండూరి ప్రసాదరావుకు అర్పించే ఘనమైన నివాళి అని సిఐటియు జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి అజశర్మ పేర్కొన్నారు. నండూరి ప్రసాదరావు 22వ వర్ధంతి సభను జగదాంబ సమీపంలోని ఎన్‌పిఆర్ భవనంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పూర్వ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివిఎస్.పద్మనాభరాజు, ఎ.అజశర్మ నండూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో అజశర్మ, పద్మనాభరాజు మాట్లాడుతూ, నండూరి ప్రసాదరావు సిఐటియు ఆంధ్రరాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. విశాఖ కార్మిక

మిగతా 2లో..

బోగీలు పట్టాలు తప్పడంపై...

రైల్వే మాక్ డ్రిల్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : వాల్తేరు డివిజన్ సింహాచలం రైల్వేస్టేషన్ యార్డులో రియల్ టైమ్ రిలీఫ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ల కోసం సమగ్ర మాక్ డ్రిల్ బుధవారం నిర్వహించారు. వివిధ విభాగాల్లో అత్యవసర పరిస్థితులను నిర్వహించడంలో సంసిద్ధత, సమన్వయం ప్రాముఖ్యతను తెలిపేందుకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించారు. డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ స్వయంగా కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రైల్వే సిబ్బంది సంసిద్ధతను అంచనా వేయడంలో మాక్ డ్రిల్ ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. ప్రయాణికులను రక్షించడం, సహాయక చర్యలు చేపట్టడం, త్వరితగతిన

మిగతా 2లో..

మాక్ డ్రిల్‌లో పాల్గొన్న రైల్వే సిబ్బంది

ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు

Smt & Sri D.Ch. Venkateswara Rao Garu

E.No. 106116, Gen. Foreman (S)

OHP Operation, RMHP Dept, Visakhapatnam Steel Plant

D.O.J. 20-07-1987 D.O.R. 30-11-2023

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో 36 సంవత్సరాలు సుదీర్ఘ సర్వీసు పూర్తి చేసి నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న మా సహోద్యోగి, నిరాడంబరుడు, స్నేహశీలి, నిత్యశ్రామికుడు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి సహోద్యోగుల, అధికారుల మన్ననలు పొంది ఉద్యోగవిరమణ చేయుచున్న మా డి.సిహెచ్.వెంకటేశ్వరరావు గార్కి మా యొక్క హృదయపూర్వక ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు మీ భావిజీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖసంతోషమయం కావాలని అకాంక్షిస్తూ...

CITU COMMITTEE RMHP DEPT

VISAKHAPATNAM STEELPLANT

మొదటి పేజీ తరువాయి..

కార్మికవర్గ పోరాటాలను ఉధృతం చేయాలి

వర్గ ఉద్యమంతో ఆయన జీవితం పెనవేసుకుందన్నారు. ఆంధ్రా యూనివర్శిటీ, హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లో యూనియన్ ఏర్పాటు, అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర వహించారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ నిర్మాణంలోనూ, విశాఖజిల్లాలో బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలోనూ ఎనలేని కృషి చేశారన్నారు. విశాఖ జిల్లాలో జగదాంబ వద్ద ఉన్న సిఐటియు ఆఫీస్‌ను ఆయనే కొనుగోలు చేశారని గుర్తుచేశారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ, నండూరి ప్రసాదరావు వర్ధంతి సందర్భంగా గురువారం ప్రపంచీకరణ, ఉపాధి అంశాలపై జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ హాజరవుతున్నారని చెప్పారు. నండూరి ప్రసాదరావు స్ఫూర్తితో నేడు బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉధృతమైన పోరాటాలు నిర్వహించడానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సిఐటియు సీనియర్ నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు, వై.రాజు, ఎం.సుబ్బారావు, జి.అప్పలరాజు, జి.పోలేశ్వరరావు, జగదాంబ, మద్దిలపాలెం జోన్ కార్యదర్శులు కెవి.చంద్రమౌళి, పి.వెంకటరావు, ఎం.సూరీడు, కె.నరసింగరావు, పీతల అప్పారావు, శివ, కుమారి, భారతి పాల్గొన్నారు.

రైల్వే మాక్ డ్రిల్

సాధారణ పరిస్థితులు నెలకొనడం గురించి వివరించారు. డ్రిల్ విజయవంతం కావడానికి సహకరించిన స్థానిక యంత్రాంగానికి డిఆర్ఎం కృతజ్ఞతలు తెలిపారు. ఎడిఆర్ఎం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూ, ఎడిఆర్ఎం (ఇన్ ఫ్రా) సుధీర్ కుమార్ గుప్తా, సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ సిద్ధార్థ్ ప్రధాన్ సహాయక చర్యలను పర్యవేక్షించారు.

సింహాచలం యార్డు వద్ద 08854 నంబరు గల ప్రత్యేక రైలుకు చెందిన మూడు బోగీలు పట్టాలు తప్పాయి. వాస్తవ అత్యవసర పరిస్థితిని అనుకరించడానికి రియల్ టైమ్ రిలీఫ్ ఆపరేషన్లు నిర్వహించారు. ఆర్ఇఎస్‌సి కోసం సిబ్బంది సామగ్రిని నియమించారు. ఈ మెకానికల్, క్యారేజ్ అండ్ వ్యాగన్, ఆపరేషన్స్, కమర్షియల్, మెడికల్, సెక్యూరిటీ, సిగ్నల్ అండ్ టెలికాం, సివిల్ ఇంజినీరింగ్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, ఎలక్ట్రికల్, పర్సనల్, ఫైనాన్స్ తదితర విభాగాలు చురుగ్గా పాల్గొన్నాయి. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డీఆర్ఎఫ్), అగ్నిమాపక దళ బృందాలు, సివిల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలు ఈ డ్రిల్ లో పాల్గొన్నాయి.

ఎపి స్కిల్ క్యాస్కేడింగ్ ఎకోసిస్టమ్‌తో ఉద్యోగాల కల్పన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఉద్యోగాల కల్పనకు ఎపి స్కిల్ క్యాస్కేడింగ్ ఎకోసిస్టమ్‌ను ఏర్పాటైందని, ఇది నైపుణ్య అభివృద్ధిలో కొత్త శకానికి నాంది అని స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్.సుకుమార్ తెలిపారు. నగరంలోని ఒక హోటల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, క్యాస్కేడింగ్ ఎకోసిస్టమ్ ఇప్పటికే ఉన్న నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలలో లోపాలను పరిష్కరించడానికి రూపొందించిన మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ మోడల్ అన్నారు. భవిష్యత్తు పరిశ్రమ అవసరాలను దృష్టిలో పెట్టుకొని సంపూర్ణ శిక్షణ అందించడమే దీని లక్ష్యమని తెలిపారు. ఎపి స్కిల్ యూనివర్స్ అనేది రాష్ట్రంలోని అన్ని నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన కార్యకలాపాల కోసం ఒక స్టాప్ డిజిటల్ పోర్టల్ అని వివరించారు.

సంగీత ఓలలాడించిన గిరిజా కల్యాణం

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : గిరిజా కల్యాణం పేరుతో మల్లాది రామకృష్ణ శాస్త్రి విరచితమైన సంగీత కార్యక్రమాన్ని నారీ బేరి సంస్థ బుధవారం ప్రేమ సమాజం ఆడిటోరియంలో నిర్వహించారు. సంస్థ గాయనీమణులు సివి.రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, శైలజ మిరాజ్, యక్షగానం గిరిజ కల్యాణాన్ని ఆలపించారు. ప్రేక్షకులను ముగ్ధులను చేశారు. ఎంవిఆర్ నాగేశ్వరరావు సహనిర్వహణలో గాయకులు ఫణి భూషణ్, పెమ్మరాజు రామ్, పుండరీ కుమార్, సత్యానంద్, పుండరీ కుమార్, వీరాస్వామి, భూషణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ ఉషా చీరాల, ఆధ్యాత్మికవేత్త ఫణి స్వామి, సామాజిక విశ్లేషకులు సన్ మూర్తి, కొణతాల రాజు, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

'గిరిజా కల్యాణం'లో పాల్గొన్న గాయకులు, కళాకారులు

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను బేషరతుగా ఆపాలి

ఐద్వా డిమాండ్

దీక్షలో కూర్చున్న ఐద్వా సభ్యులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను బేషరతుగా ఆపాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.వరలక్ష్మి డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంటు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న రిలే దీక్షలు బుధవారం నాటికి 970వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ, ప్రయివేటీకరణ ఆగిపోయిందని బిజెపి నాయకులు మభ్య పెడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పష్టంగా ప్రకటన చేయాలని డిమాండ్‌చేశారు. లక్షలాదిమంది ప్రజలకి జీవనోపాధిని కల్పిస్తూ, ప్రజలకు సాపేక్షికంగా, చౌకగా సేవలందిస్తున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను మూసి వేయడానికి వీలులేదన్నారు. ఈ దీక్షలో ఐద్వా నాయకులు కె.మణి, కె.సుజాత, కె.పుష్ప, జి.లక్ష్మి, పి.మల్లేశ్వరి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

కొరియర్ బోయ్‌లతో గంజాయి రవాణా

పోలీస్ కమిషనర్ రవిశంకర్

పట్టుబడిన గంజాయితో పోలీస్ కమిషనర్ రవిశంకర్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖ నగర పరిధిలో గంజాయి వ్యాపారం చేసేది కొరియర్ సంస్థలకు చెందిన బోయ్‌లేనని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ పేర్కొన్నారు. బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి టూటౌన్ పరిధిలోని కొబ్బరి తోట ప్రాంతాల్లో దాడుల్లో ఆయన పాల్గొన్నారు. రవాణాకు సిద్ధంగా ఉంచిన 200 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, తమకు పక్కా సమాచారం రావడంతో దాడులు చేసినట్టు తెలిపారు. నగరంలో పలువురు కొరియర్ బోయ్‌ల ద్వారా గంజాయి రవాణా జరుగుతుందని, అలాంటి వారిపై నిఘా పెట్టామని చెప్పారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నవారు పరారీలో ఉన్నారని వివరించారు. నగరంలోని ఏ కొరియర్ కంపెనీ అయినా నిబంధనలు అతిక్రమించి ఇలాంటి చట్ట వ్యతిరేక, నిషేధిత గంజాయిని రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం గంజాయి స్వాధీనం చేసుకున్న ఇంటిలో ఉన్న వ్యక్తులు పలు రాష్ట్రాలు, ఇతర దేశాలకు కూడా ఇక్కడి నుంచే ఏడాదిన్నర కాలంగా గంజాయి సరఫరా చేస్తున్నట్టు సమాచారం ఉందని తెలిపారు. నగరంలో ఇళ్లను అద్దెకిచ్చేవారు వచ్చిన వారి వివరాలను పూర్తిగా కనుక్కున్న తరువాత మాత్రమే ఇవ్వాలని చెప్పారు.

'ఎయు విసిగా దళిత మహిళను నియమించాలి'

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆంధ్ర యూనివర్సిటీ ఫుల్ టైమ్ విసిగా దళిత మహిళా ప్రొఫెసర్‌ను నియమించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆఫీస్ మెయిన్ గేటు వద్ద జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్త ఆధ్వర్యాన నిరసన తెలిపారు. వందేళ్ల ఆంధ్రా యూనివర్సిటీకి దళిత మహిళను వైస్ చాన్సలర్‌గా నియమించి, ప్రభుత్వం సామాజిక సాధికారతను చాటుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ వీసీ పివిజిడి ప్రసాదరెడ్డి అవినీతిపై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోగిల శ్రీనివాస్ పట్నాయక్, నాని, సాయికుమార్, ఎర్రయ్య, రాహుల్, లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సామాగ్రి సరఫరాకు టెండర్లు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ విభాగంలో తనిఖీల నిర్వహణలు కావాల్సిన సామగ్రి అయిన బ్రీత్ ఆల్కహాల్ ఎనలైజర్లు, బాడీ వోన్ కెమరా విత్ డాక్క్ స్టేషన్, వీల్ లాక్స్, బెటన్ లైట్స్, రేడియం జాకెట్లను సరఫరా చేయుటకు టెండర్ ప్రకటనను నగర పోలీస్ కమిషనర్ బుధవారం విడుదల చేశారు. ఈ టెండర్ల పూర్తి సమాచారం https://tender.apeprocurement.gov.in/ డిసెంబర్ 15 ఉదయం 11 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

ఇన్‌ఛార్జి విసికి అభినందనలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ప్రాంతీయ సంచాలకుడు బీరేంద్రసింగ్ బుధవారం ఆంధ్ర యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.సమతను అభినందించారు. ఆచార్య సమతకు పుష్ప గుచ్ఛం ఇచ్చి ఇనిస్టిట్యూట్ నిర్వహించే కోర్సుల వివరాలు తెలియజేశారు.

అలియాక్సిస్ ఇండియా డివిజనల్ సిఇఒగా అరవింద్ చంద్ర

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : అలియాక్సిస్ ఇండియా కొత్త డివిజనల్ సిఇఒగా అరవింద్ చంద్ర బుధవారం నగరంలోని ప్రముఖ హోటల్‌లో చీఫ్ ఎగ్జిగ్యూటివ్ ఆఫీసర్ ఎరిక్ ఒల్సేన్ ఆధ్వర్యాన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎరిక్ ఒల్సేన్ మాట్లాడుతూ, అరవింద్ చంద్ర డైనమిక్ నాయకత్వంలో తమ వ్యాపారం కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. అనంతరం అరవింద్‌చంద్ర, మాట్లాడుతూ భారతదేశం ఎదుర్కొంటున్న నీటి సవాళ్లను పరిష్కరించడానికి అలియాక్సిస్‌లో చేరడం తనకు ఆనందంగా ఉందన్నారు. ఆశీర్వాద్ బృందంతో కలిసి వినియోగదారులు ఆశించే అధిక-నాణ్యతతో కూడిన పరిష్కారాలను చూపుతామని తెలిపారు.

CHANGE OF NAME

I, Undersigned KEDARISETTY BRAMARAMBA (Old Name) W/o. Padarti Sireesha Aditya, R/o. D.No. 12-1-232, Kamsali Street, Near Gupta Park, Nellore – 524001 A.P. India changing my name from **KEDARISETTY BRAMARAMBA (old name) to PADARTI BRAMARAMBA (new name)** shall henceforth I am being called as **PADARTI BRAMARAMBA (new name)** for all purposes.

CHANGE OF NAME

I/We, Padarti Sireesha Aditya and Padarti Bramaramba parents of minor child, the undersigned **PADARTI SAYANSH ADVAITH (New name)** R/o. D.No. 12-1-232, Kamsali Street, Near Gupta Park, Nellore – 524001 A.P. India. I / We have changed our Minor Child name from **PADARTI ADVAITH (Old Name) to PADARTI SAYANSH ADVAITH (new name).** Hence be called as **PADARTI SAYANSH ADVAITH**. This is for kind information to all concerned.

IN THE HON'BLE COURT OF THE VIII ADDL. CHIEF METROPOLITAN MAGISTRATE AT GAJUWAKA
D.V.C. No. 18 / 2023

Between:
Y.Dhanalaxmi . . . Petitioner
And:
Y.Satyanarayana & Three others ... Respondents

NOTICE / SUMMON

To:
1. Yellabilli Satyanarayana, S/o. Late Sankar Rao, Employee : Working in Forest Department, Sub Divisional Forest Office, Pandurangapuram Visakhapatnam - 530003 R/at. D.No. 18-82, Chandra Nagar, Gopalapatnam, Visakhapatnam.

Whereas Yellabilli Satyanarayana has instituted a DVC against you for appearance of Hon'ble Court you are hereby summoned to appearance appearance on **20-12-2023 at 10-30 A.M.** before Hon'ble Court in person or by pleader duly instructed and if you fail to appear the matter will be decided in your absence

K.DEMUDU (BABU)
Advocate
D.No. 38-4-54,
Marripalem, Maharani Street,
Visakhapatnam
Cell: 99480 90824
Visakhapatnam
Dt. 29-11-2023

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P. 100/2023 in O.S. 330/2022

Between:
Mr. Chinta Ammireddy, Rep. by his father G.P.A.Holder Mr.Chinta Venkata Reddy . . . D.Hr / Plaintiff
And:
Mr. Annamareddy Yesha ...J.Dr / Defendant

To:
Smt. Annamareddy Yasha, D/o. Late Annamreddy Krishna Kumar, Flat No. 004, Vijaya Rama Residency, D.No. 45-58-3/5/16, Narasimha Nagar, Visakhapatnam.

NOTICE TO UNDER ORDER XXI RULE 22 OF C.P.C.

Please take notice that the D.Hr filed above E.P. U/O XXI Rule 34 of C.P.C. for execution of draft sale deed with respect to schedule immovable properties for realization of decree in the above Honourable Court and the Honourable Court was pleased to order XXI Rule 22 of C.P.C. notice to you in the above E.P., through this publication. Therefore you are hereby called upon to appear before the Honourable Court on **29-12-2023 at 10-30 A.M.,** personally / through an advocate. If you fail to appear before the Honourable Court on that day the matter will be heard in your absence and necessary orders will be passed

N.S.V.REDDY
Advocate
Venumadhavi Villa,
N.G.G.O's Colony,
Akkayyapalem,
Visakhapatnam -16
Cell: 9393102036
Visakhapatnam
Dt. 29-11-2023

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE, VIZIANAGARAM
E.P.NO.3/2023 IN O.S.NO.275/2012

Between:
POTHINA PENTAYYA.....Petitioner/Decree-Holder
And
KALLEPALLI KAMESWARA RAO. .....Respondent/Judgment-Debtor

To
Kallepalli Kameswara Rao, S/o. Late Sankara Rao, Hindu, aged about 58 years, Door No.14-40-61, Suryachandra Enclave, B.C.Road, Pedagantyada, Visakhapatnam District.

NOTICE UNDER ORDER 21 RULE 22 OF CPC

Please take Notice that the above named petitioner/Decree-Holder filed an application under order XXI Rule 11 of C.P.C. for the execution of the decree praying the Honourable Court to order for to come and registered the sale deed in favour of the DHR er for to co failing which the Honourable Court may be pleased to registered the sale deed in favour of the DHR on behalf of you for the schedule property as per the provisions under Order 21 Rule 34 (6) of CPC to satisfy the decree.

Whereas it is ordered that notice under Order 21 Rule 22 of CPC by way of this publication notice since you are avoiding taking notice. Therefore, it is ordered that you should attend to the court on **04/12/2023 at 10-30 AM** before the court, in person or through your advocate failing which the matter would be decided in you absence by setting you exparte.

(By order of the Honourable Court)

Majji Narasinga Rao,
Lanka Raju,
Advocates,
VIZIANAGARAM,
Cell No. 94404 25672.

రహదారి స్థలం కబ్జా!

కోటిన్నర భూమికి టెండరు పెట్టిన వైసిపి నేత
ఫిర్యాదు చేసినా చోద్యం చూస్తున్న అధికారులు

కబ్జాకు రోడ్డును చదును చేస్తున్న ప్రొక్లెయినర్

ప్రజాశక్తి -గోపాలపట్నం : రహదారికి కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసి, ప్లాట్‌గా మార్చి అమ్మేందుకు యత్నిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. జివిఎంసి 89 వ వార్డు సంతోష్ నగర్‌లో సర్వే నెంబరు 168/3లో ప్లాట్ నెంబరు 76, ప్లాట్ నెంబర్ 20 మధ్యలో, నాలుగు వందల గజాల స్థలం లింకేజ్ రోడ్డు కోసం అప్పట్లో లేఅవుట్‌లో కేటాయించారు. దీంతో ప్రస్తుతం ఆ స్థలం వినియోగంలో లేదు. దీనిపై సదరు వైసిపి నాయకుడు కన్ను పడింది. ఇక్కడ గజం స్థలం విలువ సుమారు రూ.40 వేలు ఉండగా, 400 గజాల స్థలం సుమారు రూ. కోటిన్నరపైనే ఉండడం జెసిబిని తీసుకొచ్చి చదును చేశాడు. ప్రశ్నించిన స్థానికులను, అడగడానికి వచ్చిన వారిని బెదిరింపులకు దిగాడు. స్థానికులు చేసేదేమీ లేక, ఫిర్యాదులు చేశారు.

అప్పట్లో లేఅవుట్ వేసిన వ్యక్తులు ప్రస్తుతం అక్రమాలకు తెరదీసిన వైసిపి నాయకుడికి సమీప బంధువులు. దీంతో గతంలో ఇక్కడ రోడ్లకు మినహాయించిన స్థలాలను టార్గెట్ చేసి, వాటిని విక్రయించడం ద్వారా లక్షలాది రూపాయలు వెనకేసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. సంతోష్‌నగర్, కొత్తపాలెం ప్రాంతాల్లో పలు భూదందాలకు ఇదే వ్యక్తి పాల్పడుతున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూడడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. సొంతంగా చర్యలు తీసుకునే పరిస్థితి లేకపోయినా, ఫిర్యాదులు వచ్చినప్పుడైనా స్పందించి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, రహదారి స్థలాన్ని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

గృహ నిర్మాణాల కూల్చివేత దుర్మార్గం

ప్రజాశక్తి- గాజువాక : జివిఎంసి నుంచి అన్ని అనుమతులు తీసుకుని 85వ వార్డు అగనంపూడి పునరావాసకాలనీ కొండయ్యవలస గ్రామంలో కేవలం 40 అడుగుల్లో నిర్మిస్తున్న ఇంటి శ్లాబ్‌ను ఎటువంటి నోటీసు, ముందస్తు హెచ్చరిక లేకుండా అధికారులు కూల్చేయడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు..విషయం తెలిసిన వెంటనే బాధితులు గౌరీశ్వరి పుణ్యవతి కుటుంబాల్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల్ని ఆదుకుంటామని గొప్పలు చెప్పిన వైసిపి ప్రభుత్వం, రెండునెలలుగా నిర్మిస్తున్న ఇంటిని, యజమానులు లేని సమయంలో కూల్చివేయడాన్ని ఖండించారు. వైసిపి నేతలు చెప్పిందే వేదం అన్నట్లు అధికారులు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. టిడిపి నేతలు బలిరెడ్డి సత్యనారాయణ, గంతకోరు అప్పారావు, విందుల రాజు, ఈగల పోలి నాయుడు, ఎలమంచిలి రమణ, పలక రాము, జనసేన నాయకులు గోంతిన గోపి పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా తక్షణసాయం అందజేత

తక్షణ సాయాన్ని అందజేస్తున్న జగ్గుపిల్ల అప్పలరాజు

ప్రజాశక్తి - ఆరిలోవ : 10వ వార్డు, ఇందిరానగర్‌లో నివాసం ఉంటున్న మన్యాల అప్పలరాజు(39) మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా బుధవారం మాజీ కార్పొరేటర్, వార్డు వైసిపి ఇన్‌చార్జ్ జగ్గుపిల్ల అప్పలరాజు బీమా తక్షణ సాయం కింద రూ 10వేలు మృతుని భార్య రామలక్ష్మికి అందజేసారు. కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రటరీ రమణ, కన్వీనర్లు సంపత్, కృష్ణ, రత్తయ్య, శ్రీను పాల్గొన్నారు.

వివిధ అంశాలపై అవగాహన

ప్రజాశక్తి -పిఎం పాలెం: శ్రీహెల్ప్ ఆల్ అసోసియేషన్, శిక్షకరణాల సేవా సంఘం సంయుక్త నిర్వహణలో రెండు సంస్థల అధ్యక్షుడు లయన్ డొంకాడ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. వికలాంగులకు మోడీ ప్రభుత్వం అందించే చేయూత పథకంపైనా, రాష్ట్రంలో సిఎం జగన్ అమలు చేస్తున్న ఆడుదాం ఆంధ్రాలో క్రీడాకారుల పేర్లు నమోదుకు తమ సంఘాల ప్రతినిధులు సహకరిస్తారన్నారు. అలాగే వచ్చేనెల 4 నుంచి కంప్యూటర్ కోర్సుల్లోనూ, అలాగే మహిళలకు మెహిందీపై ఉచిత శిక్షణనిస్తామన్నారు. సంఘం ప్రతినిధులు మండవకురిటి లక్ష్మి, డొంకాడ వసంత, పొట్నూరు కుశులు, షేక్ కరంబీ, గోదాబ గౌరీ, పి దుర్గాదేవి భవాని, వై భవాని, మేరీ రమ్య, జిజి రామారావు, కెవిఆర్ పట్నాయక్, గండ్రెడ్డి శ్రీనివాసరావు పట్నాయక్, లోడగల రాఘవయాదవ్, వై.సంతోష్ పాల్గొన్నారు.

రైల్వే స్థలంలోని పాకల తొలగింపు

రైల్వే సిబ్బంది తొలగించిన రేకుల షెడ్లు

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డు కొత్తపాలెంలో రైల్వే అండర్ పాత్ నిర్మాణంలో భాగంగా రైల్వే స్థలంలోని పాకలు, రేకుల షెడ్లను బుధవారం రైల్వే సిబ్బంది తొలగించారు. రేకుల షెడ్లను తొలగించొద్దనిబాధితులు ప్రాధేయపడినప్పటికీ రైల్వే సిబ్బంది తన పని తాను చేసుకువెళ్లారు. వైసిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాల మేరకు ఆ పార్టీ వార్డు అధ్యక్షుడు ఐతంశెట్టి గోపి సంఘటనాస్థలికి చేరుకొని, బాధితులకు అండగా నిలిచారు. అర్హులైన వారికి ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు చేయిస్తామని భరోసానిచ్చారు. రెవెన్యూ సిబ్బంది బాధితుల వద్ద ఆధార్ కార్డు తీసుకొని పేర్లు నమోదు చేసుకున్నారు.

ఓటు నమోదుపై అవగాహన

ప్రజాశక్తి- పెందుర్తి :నరవ విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఓటర్ నమోదుపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ శేష శైలజ మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కును నమోదు చేసుకుని, ఎన్నికల్లో సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిటి అర్జునరావు, ప్రిన్సిపల్ శ్రీధర్ పట్నాయక్, శేష ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వీరు నాయుడు, ఉమెన్ గ్రీవెన్స్ కోఆర్డినేటర్ దయానా పాల్గొన్నారు

అభాగ్యుల సేవకే ఎస్తేరు రాణి ట్రస్ట్

ప్రజాశక్తి- సీతమ్మధార: అనాథ పిల్లలు, వృద్ధులు, వికలాంగులకు సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎస్తేర్ రాణి ఫౌండేషన్ ట్రస్ట్ స్థాపించినట్లు ఫౌండేషన్ చైర్మన్ ఎస్తేర్ రాణి తెలిపారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మండలాలు, గ్రామాల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు. సంస్థ సభ్యులు తోనేటి బాబూ రావు, సుబ్బారెడ్డి గౌస్, శ్యామల, శోభన్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి ఫర్నిచర్ వితరణ

ప్రజాశక్తి-పెందుర్తి : స్థానిక శాఖా గ్రంథాలయానికి సొసైటీ ఆఫ్ ప్రమోషన్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ అధ్యక్షులు పిఎస్ఎన్ మూర్తి, కార్యదర్శి పైడిరాజు, కెనరా బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతలో రూ.10,500 విలువైన ఐరన్ బీరువా, రెండు ఫైబర్ టేబుళ్లను గ్రంథాలయాధికారి బి సూర్యకళకు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వితరణ దాతలకు లైబ్రేరియన్ సూర్యకళ ధన్యవాదాలు తెలిపారు.

వరుణయాగం

ప్రజాశక్తి-సింహాచలం: సింహగిరిపై ఉన్న త్రిపురాంతకస్వామి ఆలయంలో బుధవారం వరుణ యాగాన్ని నిర్వహించారు.దేవస్థానం ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి,ఇఇ రాంబాబు, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గంట్ల శ్రీనుబాబుపాల్గొన్నారు.

ఆలయ నిర్మాణాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి- కరాస: జివిఎంసి 52వ వార్డు మర్రిపాలెం ఉడా లేఅవుట్‌లో రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాలయం, అమ్మవారి ఆలయం, శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణాలకు వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తఆడారి ఆనంద్‌కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, అసోసియేషన్ కార్యదర్శి సురేష్, కోశాధికారి కనకారావు, ఎం.రవికుమార్, వినాయక గుడి చైర్మన్ మురళిపట్నాయక్, కార్యదర్శి సూర్యానారా యణ, జాయింట్ కార్యదర్శి శంకర్, ఎంఎంసి మాజీ చైర్మన్ ఆల్లా కృష్ణ, 90వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

ప్రజాశక్తి- తగరపువలస : జివిఎంసి నాలుగో వార్డు తిమ్మాపురం విజ్ఞాన్ కళాశాల నుంచి మారికవలస వెళ్ళే మార్గంలో రూ.18.48 లక్షలతో చేపట్టనున్న రోడ్డు మరమ్మతు పనులను కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు బుధ వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -తగరపువలస : ఇటీవల స్థానిక మెయిన్ రోడ్డులో జరిగిన అగ్నిప్రమాదంలో దుకాణం కోల్పోయిన బాధితుడు వెంపాడ సంతోష్‌కు విఎస్ఆర్ కుటుంబ సభ్యులు బుధవారం రూ.20వేల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. డిసిఆర్ దుకాణం యజమాని శేఖర్, ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి అక్కరమాని చిన్న బాబు, మణికంఠ స్వీట్స్ అండ్ బేకరీ యజమాని ఆదిమూలం నాగరాజు తదితరులు సాయం చేసిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వెంపాడ శ్రీనివాసరెడ్డి డి రాంబాబు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహనకు 'వికసిత్ భారత్' యాత్ర

ప్రజాశక్తి- ఆనందపురం : కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడమే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలనతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు రూరల్ మండలాల్లోని 79 గ్రామ పంచాయతీల్లో రోజుకు రెండు పంచాయతీలు చొప్పున 40 రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న 17 పథకాల పట్ల ఐఇసి వాహనం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. అర్హులై ఉండి లబ్ధి పొందని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కేలండర్‌ను ఆవిష్కరించి, ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. వివిధ విభాగాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను తిలకించారు. ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. జెడ్‌పి సిఇఒ పోలినాయుడు, ఎంపిపి ఎం.శారద ప్రియాంక, సర్పంచ్ లోడగల రాజేశ్వరి రమణ, ఎంపిటిసి రౌతు శ్యామల వెంకటరావు, కేంద్ర ప్రభుత్వ అధికారి డాక్టర్ సబీ మహ్మద్, జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, డి.ఎల్.డి.ఓ పూర్ణిమాదేవి, ఎం.పి.డి.ఓ. లోవరాజు, ఎమ్మార్వో లోకవరపు రామారావు, ఎఎంసి చైర్మన్ టి.సూర్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు పాండ్రంకి శ్రీను, బంక సత్యం, మజ్జి వెంకటరావు, ప్రసాదరావు పట్నాయక్, మీసాల రాము నాయుడు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కుటుంబ సమస్యలతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి -తగరపువలస : కుటుంబ సమస్యలతో జివిఎంసి రెండో వార్డు, వలందపేటకు చెందిన కోనాడ పోలిరాజు (27) బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఎస్ఐ జి హరీష్ కథనం ప్రకారం, మూడేళ్ల క్రితం రామలక్ష్మితో వివాహమైన పోలిరాజుకు కుమార్తె ఉంది. మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవపడడంతో, మద్యం మానేయాలని ప్రాధేయపడినా భర్తలో మార్పు రాకపోవడంతో రామలక్ష్మి పుట్టింటికి వెళ్లిపోయింది. ఇంటికి రావాలని భర్త కోరినా ససేమిరా అనడంతో మనస్తాపానికి గురైన పోలిరాజు ఆత్మ హత్య చేసుకున్నాడు. తన కుమారుని ఆత్మహత్యపై ఎవరిపైనా అనుమానం లేదని తల్లి అప్పయ్యమ్మ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరీష్ తెలిపారు.

విద్యార్థినిని వేధించిన వారిపై కేసు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఇంటర్ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై ద్వారకా పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలివి. రామాటాకీస్ రోడ్డులో ఉన్న సంజీవి జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకెండియర్ చదువుతున్న బాలికను, అదే కళాశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్‌గా పనిచేస్తున్న వెంకట నాయుడు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమై, ఆమెకు నగ్న వీడియోస్, ఫొటోల్ని తరచూ షేర్ చేస్తూ ఇబ్బందులకు గురిచేసేవాడు. విషయాన్ని బాలిక తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లగా పోలీసులకు ఫిర్యాదు చేశారు నిందారోపితుడిని అదుపులోకి తీసుకుని, అతనిపై ఐపిసి 323, 354ఎ, 509,11రెడ్‌విత్12, 21సెక్షన్ల కింద నమోదు చేశారు. ఇదిలా ఉంటే అదే కళాశాలలో పనిచేస్తున్న మరో వ్యక్తి కూడా బాలికను వేధించే వాడని అనుమానిస్తున్నారు ఈ విషయాన్ని పోలీసులు ఇంకా ధ్రువీకరించలేదు.

11కిలోల గంజాయి పట్టివేత

- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

ప్రజాశక్తి- గోపాలపట్నం: నగరంలోని ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్ఎడి జంక్షన్ వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకని వారి నుంచి 11కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పక్కాగా అందించి సమాచారం మేరకు సిపి డాక్టర్ రవిశంకర్, స్పెషల్ బ్రాంచి ఎసిపి నాగేంద్రుడు ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ ఎసిపి త్రినాధరావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి 11కిలోల గంజాయి, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.తదుపరి చర్యల నిమిత్తం నిందితులను ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించారు.

సీతమ్మధార : నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో గంజాయి తరలిస్తున్నారని సమాచారంతో తనిఖీలు నిర్వహించినట్లు నాలుగో పట్టణ సీఐ ఎస్ విజయ్‌కుమార్ తెలిపారు.ఏఆర్ పోలీసులు, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశామన్నారు.

జనతా బజారులో అగ్ని ప్రమాదం

నాలుగు దుకాణాల దగ్ధం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గంలోని 35వ వార్డు పరిధిలో ఉన్న జనతా బజార్ షాపింగ్ కాంప్లెక్స్‌లో మంగళవారం అర్ధ రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు షాపులు దగ్ధమయ్యాయి. ఈ నాలుగు షాపుల్లో స్క్రాప్, ఆటో స్పేర్ పార్ట్స్ సామాన్లు దగ్ధం కావడంతో సుమారుగా రూ. 15 లక్షల ఆస్తి నష్టం జరిగింది. ప్రమాద వార్త తెలిసిన వెంటనే అగ్నిమాపక దళ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. వార్డు వైసిపి కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు సంఘటన స్థలాన్ని సందర్శించి, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి, ప్రమాదంలో నష్టపోయిన వ్యాపారులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం తరుపున నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-రోలుగుంట: మండలంలోని కుసర్లపూడి గ్రామ శివారులో పేకాట శిబిరంపై దాడి చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఈ దాడుల్లో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.4500 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

అంతర్జాతీయ నగరంగా విశాఖ

- నగర మేయర్ హరి వెంకట కుమారి

శంకుస్థాపన చేస్తున్న మేయర్, పక్కనే ఎమ్మెల్యే నాగిరెడ్డి

ప్రజాశక్తి- గాజువాక: అంతర్జాతీయ నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అన్నారు. బుధవారం 72వ వార్డు వంద అడుగుల రోడ్డులో రూ.2 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో రోడ్లు, ఇతర ఆధునికీకరణ పనులకు జివిఎంసి కోట్లాది రుపాయాలను ఖర్చు చేస్తోందన్నారు. నగరాభివృద్ధిపై సిఎం జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గాజువాక సమగ్రాభివృద్ధి, మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. వార్డు కార్పొరేటర్ ఎజె స్టాలిన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం, వార్డు వైసిపి ఇన్‌ఛార్జి సిరట్ల వాసు, టిడిపి నేత సాలాపు రామారావు, స్థానిక నాయకులు సత్యనారాయణ, జి.ఆనంద్, అప్పారి విష్ణుమూర్తి పాల్గొన్నారు.

మధుసూదనరావు సేవలు మరువలేనివి

పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సనపల కీర్తి

ప్రజాశక్తి -మాధవధార : తెలుగుదేశం పార్టీకి పేడాడ మధుసూదనరావు చేసిన సేవలు ఎనలేనివని 51వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు సనపల కీర్తి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మధుసూదనరావు సంతాప సభలో మాట్లాడుతూ పేడాడ మధుసూదనరావు లేని లోటు పూడ్చలేనిదన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వార్డు టిడిపి అధ్యక్షులు తాతినేని శ్రీనివాసరావు, నాయకులు గొంప ధర్మారావు, పల్ల శివ, బొద్దేపల్లి లలిత పాల్గొన్నారు.

ఘనంగా శరగడం పుట్టినరోజు వేడుక

అప్పలనాయుడుకు శుభాకాంక్షలు చెబుతున్న నేతలు

ప్రజాశక్తి-పెందుర్తి : గెలిచిన నాయకుడు ప్రజల కోసం పనిచేయాలని ఒబిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు శరగడం చిన్న అప్పలనాయుడు అన్నారు. బుధవారం 96వ వార్డు పెందుర్తిలో తన పుట్టినరోజు సందర్భంగా చిన్నఅప్పలనాయుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత నేతలు మరిపోవడం బాధాకరమన్నారు. సొంత ప్రయోజనాల కోసం పాకులాడే నేతలే తప్ప ప్రజల బాగోగులు పట్టించుకునే ప్రజాప్రతినిధులు లేరన్నారు. బాగా వెనుకబడిన పెందుర్తి ప్రాంతం అభివృద్ధి చెందాల్సి ఉందని, ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసేవారిని ఎన్నుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు అప్పలనాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వేగి శ్రీనివాసరావు, ఆవుగడ్డ సోమనాయుడు, బాల, నరేష్ పాల్గొన్నారు

ముందస్తు చర్యలతో అగ్ని ప్రమాదాల నివారణ

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి -తగరపువలస: అగ్నిప్రమాదాల నివారణకు దుకాణ యజమానులు ముందస్తు చర్యలు తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు సూచించారు. బుధవారం చిట్టివలస శ్రీ లక్ష్మీ శ్రీనివాస కల్యాణ మండపంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ, తాజా అగ్నిప్రమాదంలో జరిగిన నష్టం పూడ్చలేనిదని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత, కర్తవ్యం అందరి ఉందన్నారు. బాధిత కుటుంబానికి జివిఎంసి, ఫైర్, పోలీస్, ఇతర శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని కోరారు. భవన నిర్మాణాలకు నిబంధనల మేరకు ట్రేడ్ లైసెన్సులు, ఫైర్, అనుమతులు ఇవ్వడం ఎంతైనా అవసరమని ఆయా విభాగాల అధికారులకు స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి సకాలంలో సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

ఈ సందర్భంగా బాధితులు కటకం సునీత, కుటుంబ సభ్యులు వినతి పత్రం అందజేశారు. సదస్సులో ఆర్‌డిఒ ఎస్ భాస్కర రెడ్డి, శాంతిభద్రతల ఎసిపి శివ రామిరెడ్డి, జివిఎంసి సహాయ కమిషనర్ సన్యాసిరావు, సహాయ వైద్యాధికారి నరేష్ కుమార్, తహసీల్దార్లు సిహెచ్‌వి రమేష్, ఎల్ రామారావు, సిఐ రమేష్, జెడ్‌సి బి రాము, జిల్లా ఫైర్ ఆఫీసర్. రేణుకయ్య, ముఖ్య ప్రణాళిక విభాగం అధికారి మహాలక్ష్మి దొర, ఎసిపి డి.శ్రీనివాస్, 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రాము నాయుడు, వైసిపి నాయకులు కొప్పల రమేష్, వర్తక సంఘం అధ్యక్షులు దుర్గామురళి, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

వేగ నియంత్రణతో ప్రమాదాలకు అడ్డుకట్ట

స్పీడ్ గన్‌తో వాహన వేగంపై నిఘా పెట్టిన పోలీసులు

ప్రజాశక్తి- వేపగుంట : ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, వేగ నియంత్రణతో వాహనాలను నడిపితే ప్రమాదాలను నివారించవచ్చని పెందుర్తి ట్రాఫిక్ సిఐ అశోక్ అన్నారు. బుధవారం గోపాలపట్నం, పెందుర్తి బిఆర్‌టిఎస్ రోడ్డులో స్పీడ్‌గన్‌లను ఏర్పాటు చేసి వాహన వేగాలపై నిఘా పెట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, బిఆర్‌టిఎస్ రోడ్డులో మధ్య మార్గంలో ఆర్‌టిసి బస్సులు, అంబులెన్స్‌లు, విఐపిల వాహనాలు మినహా ఇతర వాహనాల ప్రయాణం నిషిద్ధమని, అతిక్రమిస్తే రూ.రెండు వేల వరకు జరిమానా తప్పదన్నారు. అలాగే బిఆర్‌టిఏ రోడ్డులో 40కిలోమీటర్లుకు మించి బైక్‌లను నడిపితే రూ.400 జరిమానా తప్పదన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధారణ, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి అని సూచించారు. పెందుర్తి, గోపాలపట్నం బిఆర్‌టిఎస్ రోడ్డులో యాక్సిడెంట్ల జోన్‌ల వద్ద స్టాపర్ల ఏర్పాటుతోపాటు వాహనాల వేగంపై స్పీడ్‌గన్‌లతో నిఘా పెట్టి, అతిక్రమించిన వారిపైచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సరళమైన రీతిలో గణిత బోధన చేయాలి

శిక్షణలో మాట్లాడుతున్న డిఇఒ చంద్రకళ

ప్రజాశక్తి -ఆనందపురం: విద్యార్థులకు అర్థమయ్యేలా సరళమైన రీతిలో గణిత బోధన చేయాలని డిఇఒ చంద్రకళ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఆనందపురం, పద్మనాభం మండలాల్లోని పాఠశాలల గణిత ఉపాధ్యాయులకు 29, 30తేదీల్లో రెండురోజుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చతుర్విద ప్రక్రియలు నేర్పాలని, విద్యార్థులందరికీ చదవడం, రాయడం రావాలని, గణితపరంగా ప్రతి అధ్యాయం ముగిసిన వెంటనే విద్యార్థి స్థాయిని గుర్తించి, రికార్డు నిర్వ హించాలన్నారు లిప్ ఆధారంగా పాఠ్యాబోధన జరగాలన్నారు. కార్యక్రమంలో స్థానిక హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఎంఇఒ- 2 గంగరాజు, రిసోర్సుపర్సన్స్ కెజియా, సిఆర్‌పి శివాజి పాల్గొన్నారు.

నేడు వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి -గాజువాక : విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆర్ఎంహెచ్‌పి విభాగం, ఒహెచ్‌పి ఆపరేషన్ జనరల్ ఫోర్‌మెన్ (ఎస్)గా బాధ్యతలు నిర్వహిస్తున్న డిసిహెచ్ వెంకటేశ్వరరావు ఈనెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. 1963 నవంబర్ 10న, పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం పెంటపాడు గ్రామంలో జన్మించిన వెంకటేశ్వరరావు, జూలై 20న స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగంలో చేరగా, 1989 జనవరి ఒకటిన పర్మినెంట్ అయింది. స్టీల్‌ప్లాంట్‌లో శిక్షణ కాలంలో 1988లో ప్లాంట్‌లో మలేరియా విజృంభించిన పరిస్థితుల్లో 12సార్లు మలేరియా బారిన పడడం, ఒకసారి కోమాలోకి వెళ్లిన సందర్భంలో బంధువులెవరూ లేని పరిస్థితులో సిఐటియు నాయకత్వం చూపిన శ్రద్ధ, కార్మికుల ఆరోగ్యం పట్ల బివి. రాఘవులు, సిహెచ్ నర్సింగరావు, ఎం కృష్ణమూర్తి చేపట్టిన ఆందోళనలతో స్టీల్‌ప్లాంట్‌లో జనరల్ హాస్పిటల్ ఏర్పాటుకు యాజమాన్యం చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలకు ప్రభావితుడై సిఐటియులో చేరారు. 1991ఆగస్టులో జరిగిన ఒప్పందం, 1995లో వేతన ఒప్పందం, 97లో తొలిసారి బోనస్ సాధించిన ఒప్పందంలో ముఖ్యపాత్ర పోషించారు. ప్లాంట్ వైబ్లూటీ కోసం, విస్తరణ కోసం, షేర్లు అమ్మకానికి వ్యతిరేక పోరాటం, సిఐఎస్ఎఫ్ గేటు ఘర్షణ, బిఐఎఫ్ఆర్ పోరాటంలోనూ, ప్రస్తుత ప్లాంట్ పరిరక్షణ ఉద్యమంలోనూ ముఖ్యమైన పాత్ర పోషించారు. ప్లాంట్ వ్యాప్తంగా ఉద్యోగులకు రెండవ పర్మిషన్ సాధించడంలో ముఖ్య పాత్ర పోషించారు. ఆపరేషన్ మెకానికల్ ఎలక్ట్రికల్ సెక్షన్‌లో కొటేషన్ సిస్టమ్ అమలుకు కషిచేసి, పలు డిపార్ట్‌మెంట్లలో ఇన్సెంటివ్ స్కీమ్‌లో మార్పులకు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేశారు. సమస్యలపై వెంకటేశ్వరరావు పోరాడు తుండడంతో యాజమాన్యం ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. అందులో ప్రధానంగా ఆరు నెలల పాటు సార్టు వర్క్ విధింపు, జీతం కోత, వార్నింగ్ లెటర్స్, ఒక ఛార్జిషీటు, 14 పోలీస్ కేసులు, 12సార్లు పోలీసు అరెస్టులు, రెండు సార్లు సెంట్రల్ జైలు తరలింపు, 2000లో జరిగిన బిఐఎఫ్ఆర్ వ్యతిరేక ఉద్యమం సందర్భంగా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగిన లాఠీఛార్జీలో గాయపడ్డారు.

1989లో సిఐటియులో చేరిన యూనియన్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శిగా, సహాయ కార్యదర్శిగా, సంయుక్త కార్యదర్శిగా, కార్యదర్శిగా, ఉపాధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షునిగా, స్టీల్ వర్కర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వర్కింగ్ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. 'స్టీల్ వర్కర్' ప్రారంభ ఎడిటర్‌గా 1993 నుంచి 20ఏళ్లపాటు నిర్వహించారు. ప్రస్తుతం వైజాగ్ స్టీల్ ఫ్యామిలీ యూట్యూబ్ ఛానల్ ద్వారా విశాఖ ఉక్కు పరిరక్షణ ప్రచారం చేస్తున్నారు. 1988లో సిపిఎంలో జాయిన్ అయ్యారు. పార్టీ స్టీల్ ఫ్యాక్టరీ కమిటీ కార్యదర్శిగా, డివిజన్ కమిటీ కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యుడిగా, విశాఖ నగర కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడుగా పలు బాధ్యతలు నిర్వహించారు. ముఖ్యంగా పార్టీ నిర్మాణం, ప్రచారంపైనే దృష్టి పెట్టారు. ఎడ్యుకేషన్ కమిటీ కన్వీనర్‌గా పలు సెమినార్లు, రాజకీయ తరగతులు, స్టడీ సర్కిల్స్ నిర్వహించడం ద్వారా కార్మికుల్లో చైతన్యానికి కృషి చేశారు. సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం, దళిత గిరిజన ఉద్యమాలకు అండగా నిలవడం. మహిళాభివృద్ధికి సూచనలు సలహాలు చేయడం, అవసరమైన సహకారం అందించడం నిత్యకృత్యంగా చేస్తున్నారు. రక్తదానాన్ని ప్రోత్సాహిస్తూ, 14 సార్లు వ్యక్తిగతంగా రక్తదానం చేశారు. ఐద్వా కమిటీలో పనిచేస్తున్న వ్యక్తిని ఆదర్శ వివాహం చేసుకున్నారు. శాస్త్రీయ ఆలోచన విధానం పై విద్యార్థులకు తరచుగా తరగతుల నిర్వహించడం. పలు చిల్డ్రన్ ఫౌండేషన్లకు ఆర్థిక సాయం చేస్తున్నారు..

సిహెచ్ వెంకటేశ్వరరావు దంపతులు

విశాఖ వైపు అందరి చూపు

ప్రజాశక్తి-గాజువాక: పరిపాలనా రాజధానిగా ఆవిర్భవించనున్న విశాఖ వైపు అందరు చూస్తున్నారని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. వర్తక, వాణిజ్యంతో పాటు స్థిరాస్థి వ్యాపారం, పరిశ్రమలతో విశాఖ దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. బుధవారం పాత గాజువాక 60 అడుగుల రోడ్డులో శ్రీకల్కి ప్రమోటర్స్ సంస్థ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. సంస్థ చైర్మన్, 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ సామాన్య, మధ్య తరగతుల ప్రజలకు అందుబాటు ధరల్లో ప్లాట్లు కేటాయిస్తూ కల్కి ప్రమోటర్స్‌సంస్థ తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు, శ్రీ కల్కి ప్రమోటర్స్ యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

ప్రజాశక్తి- సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సమస్యలు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజు బుధవారం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి, మిగతా సమస్యలకు సంబంధించి అర్జీలు, వినతిపత్రాలను తీసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని పాలవలస పంచాయతీ నాగ హనుమాన్ కంపెనీ నుంచి దిగువ పాలవలస, మెట్టుమీద పాలెం, జంగం సింహాచలం భూమి వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో నాగ హనుమాన్ కంపెనీ సిఎఇఒ రామకృష్ణ చొరవతో బుధవారం శంకుస్థాపన చేశారు.

కార్యక్రమంలో ఎంపిపి శారద ప్రియాంక, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, సర్పంచ్ నాగోతి అచ్చియమ్మ నరసింహులు, ఎంపిటిసి రౌతు శ్యామల వెంకటరావు, భీమిలి ఎఎంసి డైరెక్టర్ రౌతు. శ్రీను పాల్గొన్నారు.

ఆధునికీకరించిన పోలీస్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి -ములగాడ :కోరమండల్ ఫెర్టిలైజర్ సంస్థ ఆర్థిక సహకారంతో ఆధునికీకరించిన మల్కాపురం పోలీస్ స్టేషన్‌ను నగర డిసిపి-2 ఆనంద్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి-2 ఆనంద్‌రెడ్డి పోలీస్‌స్టేషన్ ఆధునికీకరణ, వాటర్‌ప్లాంట్, ఇతర మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.18లక్షలు కేటాయించిన కోరమండల్ ఫెర్టిలైజర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. మల్కాపురం సిఐ జీడీ.బాబు, కోరమండల్ జిఎం, హెచ్‌ఆర్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

త్వరితగతిన పారిశ్రామికాభివృద్ధి

కలెక్టర్ రవి, ఎంపీ సత్యవతి

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి జిల్లా పారిశ్రామికంగా త్వరితగతిన అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టి పెడుతున్నారని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎంపీ డాక్టర్ బివి సత్యవతి తెలిపారు. అనకాపల్లి మండలం కోడూరులో ఎంఎస్ఎంఇ పార్కు, అచ్యుతాపురం ఇండస్ట్రియల్ పార్కులలో మౌలిక వసతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్చువల్ భూమి పూజ కార్యక్రమంలో కలెక్టర్, ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశ్రామికంగా పురోగమిస్తున్న అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి రెండు కార్యక్రమాలకు భూమి పూజ చేయడంతో మరొక అడుగు పడిందని పేర్కొన్నారు. కోడూరు ఎంఎస్ఎంఇ లేఅవుట్ లో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రూ.40.57 కోట్లతో మౌలిక వసతుల కల్పన, రూ.13.45లతో అచ్యుతాపురం పిఐఐసిలో క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద మౌలిక వసతులు కల్పనకు చేపట్టినట్లు చెప్పారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలు అభివద్ధి చెందినట్లయితే జిల్లాలో ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పి వైస్ చైర్మన్ బి.వరాహ సత్యవతి, ఏపీఐఐసీ జెడ్ఎం త్రినాధ్, పరిశ్రమల శాఖ జిఎం శ్రీధర్, పరవాడ జడ్పిటిసి డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఇ వర్చువల్ శంకుస్థాపనలో పాల్గొన్న కలెక్టర్, ఎంపీ తదితరులు

'అభిజిత్' మృతుని కుటుంబానికి

రూ.25 లక్షలు పరిహారం చెల్లించాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాము

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అభిజిత్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న సుందరపు సత్యారావు అకాల మృతి చెందిన కారణంగా ఆయన కుటుంబానికి 25 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రాము డిమాండ్ చేశారు. అభిజిత్ పరిశ్రమను రాము బుధవారం సందర్శించి కార్మికులతో మాట్లాడారు. సత్యారావు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బుధవారం ఉదయం సత్యారావు ఏ షిఫ్ట్‌కి విధులకు హాజరై పనిలో ఉండగా అతను తీవ్ర అస్వస్థతకు గురయ్యాడని, పనిచేస్తూనే మృతి చెందాడని కార్మికులు చెప్పారని రాము పేర్కొన్నారు. పని ప్రదేశంలో సత్యారావు మృతి చెందాడని, కావునా ఆయన కుటుంబానికి పరిశ్రమ యాజమాన్యం పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పరిశ్రమలో విడుదలవుతున్న దుమ్ము ధూళితో కార్మికులు నిత్యం ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్మికులకు డస్ట్ అలవెన్సు ఇవ్వాలని, పనిచేసే ప్రదేశంలో డస్ట్ నివారించాలని, ప్రతి ఆరు నెలలకు కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయాలని రాము పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడి కోరారు. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యాన్ని ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత పరిశ్రమపై ఉందని రాము చెప్పారు.

'బీసీ కుల గణన ఎన్నికల ఎత్తుగడ'

ప్రజాశక్తి-అనకాపల్లి

వైసిపి ప్రభుత్వం బిసి కుల గణన చేపట్టడం కేవలం ఎన్నికల ఎత్తుగడ అని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు విమర్శించారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కుల గణనపై బీసీ సంఘాలతో సమావేశాలు కాకుండా జిల్లా కలెక్టర్లతో నిర్వహించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తేటతెల్లమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన వివరాలను పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తుందా లేదన్న అంశంపై కూడా స్పష్టత లేదన్నారు. విద్యా ఉద్యోగాలలో, పరిపాలన, ఆర్థిక అంశాలలో తమకు దక్కవలసిన వాటా దక్కడం లేదనే కారణంతో బీసీ కులాల జనాభాను లెక్కించాలని డిమాండ్ చేస్తున్నారని నాగ జగదీష్ తెలిపారు. ప్రస్తుతం బీసీ కులాల జనాభా వివరాలు సేకరిస్తున్నందున ఆయా వివరాలు రాష్ట్రాలకే పరిమితం అవుతాయన్నారు. మండల కమిషన్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన తర్వాత మాత్రమే దేశవ్యాప్తంగా బీసీ కులాలకు రిజర్వేషన్ అమలు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గిరజాల లక్ష్మణరావు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి మల్ల లోవ కష్ణ జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి -అనకాపల్లి

పట్టణంలోని వేల్పుల వీధి సీతారామ కళ్యాణ మండపం సమీపంలో ఉన్న కాల్వ వంతెన నిర్మాణానికి వార్డ్ కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మీ రమేష్ బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాల్వ వంతెన నిర్మాణానికి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చొరవతో రూ.38లక్షలు విడుదలైనట్లు చెప్పారు. అలాగే వీధిలో రోడ్లు, డ్రెయినేజీ, బోర్లు, సెంటర్ లైటింగ్ పోల్స్ కూడా అమర్‌నాథ్ సహకారంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ సుమిత్ర, వైసిపి నాయకులు ఉగ్గిన అప్పారావు, బొండా శంకరరావు, మద్దాల రమణబాబు, వెల్పుల గణేష్, బొండా వాసు, కొంకి శ్రీరామ్మూర్తి, బుద్ద భాస్కర్, నడిశెట్టి మధు, కారుకుండి కన్నబాబు, కోన ఉమ, పేఖరి కళ్యాణ్, మేడిశెట్టి గణేష్, గ్రామ పెద్దలు వాకాడ బాబు, గరికి వెంకటరావు,మద్దాల ఈశ్వరరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

చెరుకు రస నాణ్యత పరీక్ష

ప్రజాశక్తి-చోడవరం

మండలంలోని గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో వచ్చే క్రషింగ్ సీజనులకు సంబంధించి చెరుకు రస నాణ్యతను బుధవారం ఫ్యాక్టరీ ఎమ్‌డి వి.సన్యాసినాయుడు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్‌డి సన్యాసినాయుడు మాట్లాడుతూ వచ్చే నెల 15వ తేదీ నుండి చెరుకు క్రషింగ్ ప్రారంభిస్తామని, పక్వానికి వచ్చిన తోటలను రైతులు ఫ్యాక్టరీకి తీసుకురావాలని కోరారు. అగ్రిమెంట్‌తో సంబంధం లేకుండా రైతుల వద్ద ఉన్న చెరుకు అంతటినీ తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు గత సీజన్ బకాయిలు వారం రోజులలోపు వారి ఖాతాలో జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

అల్పపీడనంతో వరి రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

వర్షాభావ పరిస్థితుల్లో సైతం నుయ్యిలు, వ్యవసాయ బోర్లు నుండి అధిక శ్రమకోర్చి పండించిన వరి పంట చేతికి వస్తుందనుకుంటున్న సమయంలో అల్పపీడన వార్తలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మండలంలో ఎర్రవాయి ప్రాంతాల్లో వరి నాట్లు పూర్తిగా ఎండిపోయినా, పల్లపు ప్రాంతం పెద్దేరు సాగునీటి అవకాశం వున్నా వడ్డాది, బంగారు మెట్ట, మంగళాపురం, కుమందానుపేట, చిన్నప్పన్నపాలెం, పోలేపల్లి తదితర గ్రామాల్లో వరి సాగైంది. అలాగే మండలంలో మరికొన్ని ప్రాంతాల్లో అక్కడ కొంతమంది రైతులు వరి పంటకు నీరు లేకపోయినా నుయ్యిలు, వ్యవసాయ బోర్ల వద్ద చేతి ఇంజన్ల ద్వారాగా నీటిని తోడి వరి పంటను పండించారు. ఆ పంట ప్రస్తుతం కోతలకు సిద్ధంగా ఉంది. రాబోవు మూడు నాలుగు రోజుల్లో అల్పపీడనం ఏర్పడనుందన్న వార్తలు వరి రైతులకు ఆందోళనను కలిగిస్తున్నాయి. ఒక్కో ఎకరాకు రూ.20వేలు నుండి రూ.25వేలు సాధారణంగా ఖర్చవుతాయి. అలాంటిది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రూ.30వేలు నుండి రూ.35 వేలు వరకు రైతులు ఖర్చు చేయాల్సి వచ్చింది. రాత్రులు సైతం పంట పొలాల్లోనే గడిపారు. ఇంత శ్రమకోర్చి పండించిన వరి పంట చేతుకొస్తున్న సమయంలో అల్పపీడనం ఆందోళన కలిగిస్తుందని రైతులు వాపోతున్నారు.

తిరుమలకు పాదయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి -అనకాపల్లి : తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనానికి ఎనిమిది మంది సభ్యులతో కూడిన బృందం కాలినడకన పాదయాత్ర చేపట్టింది. దీనిని వైసిపి పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు దాడి రత్నాకర్ బుధవారం జండా ఊపి ప్రారంభించారు. బృందంలో దాడి నాయుడు, పిల్లి సూర్యనారాయణ, వేగి సూర్యనారాయణ, యల్లపు రమణాజీ, ఎన్.నాగేశ్వరరావు, వేగి కోటేశ్వరరావు, బుద్ద సత్యనారాయణ, మళ్ల త్రినాధ్ ఉన్నారు. 25 రోజులు పాటు జరిగే ఈ పాదయాత్ర మరింతమందికి ప్రోత్సాహాన్ని ఇస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య రాంబాబు, 80వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి కొణతాల భాస్కరరావు, కర్రి వీరవెంకట నూక అప్పారావు, పీఎసీకే నాయుడు, మళ్ల రామచంద్రరావు, కోరిబిల్లి ఆరుద్ర, కర్రి రుద్రునాయుడు, ఉమా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

భీమలింగేశ్వరస్వామి ఆలయం ప్రారంభం

హాజరైన ప్రముఖులు - భారీ అన్న సమారాధన

ప్రముఖులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట, వడ్డాది

మండలంలోని పి.భీమవరం రోడ్డులో (బంగారు మెట్ట) నూతనంగా నిర్మించిన భీమలింగేశ్వరస్వామి ఆలయం బుధవారం వేద పండితుల ప్రత్యేక పూజల నడుమ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు హాజరయ్యారు. చోడవరం మాజీ శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, ఆ నియోజకవర్గం టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు, అనకాపల్లికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్), ముత్యాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు తమరాన సింహాద్రి అప్పన్న (దాసు), కాళ్ల కోటి తదితరులు నాయకులకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ ఆడారి రమాకుమారి, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తదితరులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యం పలువురిని ఆకర్షించుకుంది. ఆలయ ప్రారంభం సందర్భంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు. సుమారు 5000 మందికి పైగా భక్తులు దీనికి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఎల్లపు జగ్గారావు, దొండా శ్రీను, సాయం శేషు, శిరిగిరిశెట్టి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

1న పాలిటెక్నిక్ కళాశాలలో మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి-అనకాపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా అనకాపల్లి మండలం రేబాక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో డిసెంబర్ 1న పరవాడలో రిఫ్రా టెక్నిక్ కంపెనీలో అప్రెంటిస్ ట్రైనీ పోస్టులకు మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు డిప్లొమా (మెకానికల్, ఎలక్ట్రికల్), ఐ.టి.ఐ (ఫిట్టర్, వెల్డర్, మెకానికల్, ఎలక్ట్రికల్) చదువుకొని 18 నుండి 25 సంవత్సరముల వయస్సు గల యువకులు పాల్గొనవచ్చని, మరిన్ని వివరాలకు, 7036363272 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

సిహెచ్‌ఒలకు 10 నెలల ఎరియర్స్ చెల్లించాలి

- కమిషనర్ బెదిరింపులు సరికాదు
- ఏపీ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా చైర్మన్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో సిహెచ్‌ఒలుగా పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలకు చెల్లించాల్సిన 10 నెలల ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని ఏపీ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా చైర్మన్ వివి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావుతో కలిసి బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొని వస్తున్నామని అత్యధిక మంది సిబ్బందిని నియమిస్తున్నామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదే పదే చెబుతున్నారని, అయితే ఇప్పటికే కాంట్రాక్ట్ పద్ధతిలో పీహెచ్సీల్లో సబ్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్న సిహెచ్ఓ (ఎల్ఎంహెచ్‌పి)లకు రావాల్సిన 10 నెలల ఏరియర్స్ నేటికీ ఇవ్వలేదని పేర్కొన్నారు. తమ ఏరియర్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులంతా నిరసన తెలియజేస్తుంటే వారిపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ బెదిరింపులు దిగడం సరికాదన్నారు. నిరసన చేస్తున్న వారందరినీ ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడ్డాన్ని ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో తమకు ఇచ్చిన జీతానికి పనిచేస్తున్నా ప్రతినెల రావలసిన ఏరియర్స్ 15 వేల రూపాయలు 10 నెలల నుంచి విడుదల చేయకపోతే వారు ఏం తిని బతుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగులపై బెదిరింపులు ఆపి బకాయి ఏరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని, లేనట్లయితే ఉద్యోగులందరినీ కలుపుకొని భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

లేగదూడల ప్రదర్శనలో పాల్గొన్న రైతులు, అధికారులు

లేగదూడల ప్రదర్శన

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని ఇరువాడ గ్రామంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో బుధవారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బలిరెడ్డి లక్ష్మీ కనకరాజు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 50 లేగదూడలను ప్రదర్శనలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ డాక్టర్ రామమోహనరావు, జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎన్. కరుణాకరరావు ముఖ్య అతిథులు విచ్చేసారు. ఈ సందర్భంగా మోహన రావు మాట్లాడుతూ లేగదూడలను నట్టల నివారణ మందులు, బ్రుసెల్లా టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ, డాక్టర్ కె.ఉషా కుమారి, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ సౌజన్య, డాక్టర్ అరుణ, డాక్టర్ సంధ్య, ఉప సర్పంచ్ బి.సూర్యప్రసాద్, బలిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మీద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని చింతలపాలెం గ్రామానికి చెందిన చివ్వేటి చిన నూకరాజు (47) రోడ్డుపై పడి బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. దీనిపై ఆయన కుమారుడు చివ్వేటి కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం ప్రకారం... ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న నూకరాజు బుధవారం తెల్లవారుజామున వారి ఇంటి నుండి కాలినడకన అనకాపల్లి వైపు వెళ్తున్నారు. జాతీయ రహదారిపై బయ్యవరం ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో బహుశా కాలుకు రాయి తగిలి ప్రమాదవశాత్తు రోడ్డుపై పడిపోయారు. తలకు తీవ్రగాయమై రక్తస్రావం జరిగింది. రోడ్డుపై వున్న నూకరాజును హైవే పెట్రోలింగ్ సిబ్బంది అనకాపల్లి ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రి అంబులెన్స్‌లో తరలించారు. అప్పటికే నూకరాజు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని కుమారుడు చివ్వేటి కుమార్ ఫిర్యాదు మేరకు కశింకోట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సముద్రంలో చేపల వేటకు వెళ్లొద్దు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : సముద్రంలో తుఫాన్ కారణంగా బుధవారం నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లరాదని తంతడి గ్రామ సర్పంచ్ చోడిపల్లి మురళి చెప్పారు. వాతావరణ హెచ్చరికలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన సూచించారు. తుఫాన్ కారణంగా చేపల వేటకు వెళ్లడం అనుకూలం కాదన్నారు. చేపలు వేటకు వెళ్లిన అనంతరం వాతావరణం పరిస్థితులు మారినట్లయితే ప్రాణాపాయ పరిస్థితిలో ఎదురవుతాయని వాతావరణ శాఖ అధికారులు సూచనలు చేశారని ఆయన తెలిపారు. తీరం వెంబడి ఉన్న పడవలో నైలాన్ వలలో గేలాలు తదితర సామాగ్రిని సురక్షిత ప్రాంతానికి తరలించాలని ఆయన సూచించారు.

కల్లుగీత కార్మికులకు సభ్యత్వ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : కె.కోటపాడు మండలం, ఎ.కోడూరుకు చెందిన కల్లుగీత కార్మికుల సొసైటీ ఆధ్వర్యాన కార్మికులు బుధవారం దేవరాపల్లి మండలం తారువలోని డిప్యూటీ సిఎం క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభ్యత్వ కార్డులు పొందిన శెట్టి శ్రీనివాసరావు, రాజు మాట్లాడుతూ 40 మంది కార్మికులకు ఒకేసారి సభ్యత్వ కార్డులను మంజూరు చేయించిన డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.కోటపాడు ఎంపిపి రెడ్డి జగన్మోహన్, దేవరాపల్లి జెడ్పిటిసి కర్రి సత్యం, ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరావు, గ్రామ వైసిపి అధ్యక్షులు బి.ప్రకాశమ్మ, ఎంపిటిసి గౌతమి శంకరరావు పాల్గొన్నారు.

సభ్యత్వ కార్డులను అందజేస్తున్న డిప్యూటీ సిఎం బూడి

గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

'జగనన్నకు చెబుదాం'లో జాయింట్ కలెక్టర్ జాహ్నవి

ప్రజాశక్తి-కె.కోటపాడు

ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని అనకాపల్లి జాయింట్ కలెక్టర్ జాహ్నవి జిల్లా అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం (ప్రత్యేక స్పందన) కార్యక్రమం కె.కోటపాడు మండల కేంద్రంలోని కళ్యాణ మండపంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. మండలంలోని 32 గ్రామాల నుండి 153 దరఖాస్తులను సమర్పించారు. ఫిర్యాదును స్వీకరించిన జాయింట్ కలెక్టర్ పలు అంశాలపై అధికారులను పిలిచి అక్కడికక్కడే పలు మార్గదర్శకాలు, సూచనలను జారీ చేశారు. అత్యధికంగా రెవిన్యూ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఎక్స్ సర్వీస్ మెన్ కోటాలో కేటాయించిన ఐదు ఎకరాల భూమిని చంద్రయ్యపేటకు చెందిన సబ్బవరపు రామునాయుడు ఆక్రమించాడని దాలివలసకు చెందిన అమ్మతల్లి నాయుడు ఫిర్యాదు చేశారు. చంద్రయ్యపేట విఆర్వో సబ్బవరపు ముత్యాలనాయుడు ప్రభుత్వ భూములు దురాక్రమణను పట్టించుకోవడం లేదని, రైతులకు అందుబాటులో ఉండటం లేదని అదే గ్రామానికి చెందిన సబ్బవరపు అవతారం ఫిర్యాదు చేశారు. హౌసింగ్, పోలీస్ శాఖ, వ్యవసాయం, ఉద్యానవన శాఖలతో పాటు వృద్ధాప్య పింఛనులపై అర్జీలు వచ్చాయి. అర్జీలను పరిశీలించిన వారిలో ఆర్డీవో చిన్నికృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దినేష్ , డుమా పిడి సందీప్ ఉన్నారు. అనకాపల్లి డిఎస్పి సుబ్బరాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

చౌడువాడలో మౌలిక సదుపాయాలకు వినతి

మండలంలోని చౌడువాడ మేజర్ పంచాయతీ కేంద్రంలో మౌలిక వసతుల కల్పన నిమిత్తం 69 అభివద్ధి పనులు చేపట్టడానికి రూ.19 కోట్లు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ దాడి ఎరుకునాయుడు స్పందనలో విన్నవించారు. గ్రామంలో విద్యుత్ లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి సబ్-స్టేషన్ నిమిత్తం రూ.4కోట్లు మంజూరు చేయాలన్నారు.

సమస్యలు తెలియజేస్తున్న చౌడువాడ సర్పంచ్ ఎరుకునాయుడు

డి-పట్టా భూములు జిరాయితీగా మార్పులో

అర్హుల పేర్లు తొలగింపుపై సమగ్ర దర్యాప్తు చేయాలి

జెసికి సమస్య తెలియజేస్తున్న సిపిఎం నేత గోవిందరావు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని కొరువాడ గ్రామంలో డి.పట్టా భూములు జిరాయితీగా మార్పు చేయడానికి ప్రతిపాదన పంపిన జాబితాలో రెవెన్యూ అధికారులు అర్హులైన కొంతమంది పేర్లను తొలగించడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు బుధవారం కె.కోటపాడులో జరిగిన ప్రత్యేక స్పందనలో జెసి జాహ్నవికి గోవిందరావు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొరువాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 279, 278, 238తో పాటు పలు సర్వే నెంబర్లలో 2001లో డి.పట్టాలిచ్చారని, వారు సాగులో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన అసైన్డ్ భూముల ఆర్డినెన్స్ ప్రకారం 20 సంవత్సరాలు నిండిన వాటికి జిరాయితీ భూములుగా మార్చాలని ఈ ఏడాది సెప్టెంబర్ 17న కె.కోటపాడు తహశీల్దారుకు డి.పట్టాదారులు అన్ని ఆధారాలతో స్వయంగా దరఖాస్తులు సమర్పించడం జరిగిందని, న్యాయం చేస్తామని ఆయన చెప్పారని తెలిపారు. ఈ విషయంపై బుధవారం నాటి స్పందనలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అర్జీ ఇవ్వగా, జిరాయితీ భూములు మార్పునకు పంపిన జాబితాలో ఫిర్యాదుదారుల పేర్లు ఉన్నాయో లేవో పరిశీలించి రిపోర్టు ఇవ్వాలని స్థానిక తహశీల్దారును జెసి ఆదేశించారని చెప్పారు. కొంత మంది పేర్లు లేవని తహశీల్దారు సమాధానం చెప్పారన్నారు. అర్హుల పేర్లు తొలగింపుపై సమగ్ర దర్యాప్తు చేయాలని జెసి ఆదేశించినట్లు గోవిందరావు తెలిపారు. అలాగే కొరువాడ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 246-3లో రైతు బజార్‌కు కేటాయించిన 50 సెంట్లు భూమిని వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయాలని, సర్వే చేసి ఆ భూమిని స్థానిక పంచాయతీకి అప్పగించాలని జెసిని కోరారు.

కె.కోటపాడును కరువు మండలంగా ప్రకటించాలని..

కె.కోటపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు నివారణ చర్యలు చేపట్టాలని ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు వనము సూర్యనారాయణ స్పందనలో జెసికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు తొమ్మిది, 10 నెలల నుండి, మేజర్ పంచాయతీల్లో రెండు నుంచి మూడు నెలల నుండి వేతన బకాయిలు ఉన్నాయని, వెంటనే ఇవ్వాలని ప్రజా సంఘాల మండల కన్వీనర్ ఎర్ర దేవుడు ఆధ్వర్యాన విన్నవించారు.

గ్రామాల్లో గౌరమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండలంలోని హరిపాలెం, తిమ్మరాజుపేట గ్రామాలలో బుధవారం గౌరమ్మ ఉత్సవాలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తిమ్మరాజుపేట గ్రామంలో సర్పంచ్ ఎస్ భాగ్యలక్ష్మి బాపు నాయుడు ఆధ్వర్యంలో మహిళలు పిండివంటలతో చెరుకు గడలతో అరటి గెలలతో గ్రామం అంతా ఊరేగింపుగా తిరిగారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ భవిరిశెట్టి రవికుమార్, ఉప సర్పంచ్ భీశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు. హరిపాలెం గ్రామంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గౌరమ్మ జాతర విద్యుత్తు అలంకరణలతో బాణాసంచా కాల్పులతో సాగింది. గౌరీ పరమేశ్వరుల ప్రతిమను గ్రామమంతా ఊరేగించారు. గౌరీ పరమేశ్వరుల నిమజ్జనం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మోసయ్యపేట గ్రామంలో ఎల్లపు వెంకటరావు ఆధ్వర్యంలో సారె ఊరేగింపు జరిగింది.

తిమ్మరాజుపేటలో సారె ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

3న జిల్లాస్థాయి నృత్య పోటీలు

ప్రజాశక్తి- అనకాపల్లి : డిసెంబర్ 3న అనకాపల్లి జిల్లాస్థాయి సెమీ క్లాసికల్ అండ్ వెస్టర్న్ ఫోక్, ఫోక్ గ్రూప్ డ్యాన్స్, కూచిపూడి నృత్య పోటీలు నిర్వహించడం జరుగుతుందని అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ల ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు గవరపాలెం పార్కు సెంటర్ వద్ద శ్రీ కామాక్షి దేవి అమ్మవారి దేవస్థానంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ పోటీలను వైసిపి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ ప్రారంభిస్తారని, పోటీల అనంతరం విజేతలకు ఆయన చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలు సబ్ జూనియర్స్ (5 ఏళ్ల నుంచి 8 ఏళ్ల వరకు), జూనియర్స్ (9 ఏళ్ల నుంచి 12 ఏళ్ల వరకు), సీనియర్స్ (13 ఏళ్ల నుంచి 16 ఏళ్ల వరకు) ఇలా మూడు కేటగిరీలలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక బహుమతి, ప్రసంసా పత్రం అందజేయడం జరుగుతుందని, పోటీలలో పాల్గొనదలచినవారు 8121521566 నెంబర్‌లో సంప్రదించాలని ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు.

జామెట్రీ బాక్స్‌లు, మ్యాప్ బుక్స్ అందజేస్తున్న టిడిపి నేతలు

విద్యార్థులకు జామెట్రీ బాక్స్‌లు, మ్యాప్‌లు పంపిణీ

ప్రజాశక్తి -కశింకోట : మాజీ మంత్రి, విశాఖ ఉత్తరం నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలలో భాగంగా బుధవారం మండలంలోని బయ్యవరం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు టిడిపి నాయకులు మ్యాప్ పాయింట్ బుక్స్, ప్యాంక్స్, జామెట్రీ బాక్స్‌లు బుధవారం పంపిణీ చేశారు. వీటిని రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ మళ్ల సురేంద్ర, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిని శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కలగా సోమేశ్వరరావు, కడింశెట్టి నరసింహరావు, సిదిరెడ్డి సూర్యనారాయణ, నైయనంశెట్టి రమణారావు, ఉల్లింగల రమేష్, అంగ్డా ప్రసాద్, జెర్రిపోతుల నూకునాయుడు, మాజీ సర్పంచ్‌లు కర్రి దుర్గునాయుడు, బుదిరెడ్డి గంగయ్య, సీరం వెంకటలక్ష్మి, నారిపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

రైతులకు మినుము, పెసర విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండలం రాజాం రైతుభరోసా కేంద్రంలో బుధవారం 50 శాతం రాయితీపై ప్రభుత్వం సమకూర్చిన మినుము, పెసర, చోడి విత్తనాలను గ్రామ సర్పంచ్ మరిస నాని చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ సంతోష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

రామన్నపాలెంలో సమస్యల తిష్ట

-అస్తవ్యస్తంగా మురుగునీటి వ్యవస్థ- రహదారి సౌకర్యం లేక అవస్థలు

ప్రజాశక్తి -కోటవురట్ల: కొత్తగా ఏర్పడిన పి.కొత్తపల్లి సచివాలయ పరిధి రామన్నపాలెం పంచాయితీలో సమస్యలతో అల్లాడుతోంది. కొత్తగా ఏర్పడిన పంచాయితీ కావడంతో పంచాయతీ నిధుల సమస్యతో పాటు పాలనా అనుభవం లేక పోవడంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి. గ్రామంలో మురుగునీటి వ్యవస్థ, పారిశుధ్యం సక్రమంగా లేకపోవడంతో పలు ప్రాంతాలలో దుర్గంధం వెదజల్లుతోంది. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నాయకులు రూ.10 లక్షలు గ్రామానికి మంజూరు చేసినా నేటికీ పనులు మొదలు పెట్టక పోవడం విశేషం. ప్రధానంగా పలు కాలనీలకు వెళ్లే దారి వద్ద రహదారి సక్రమంగా లేక అవస్థలు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి మంజూరైన నిధులు ఖర్చు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కాలువలో నిలిచిన మురుగునీరు

ఎండి పోయిన వరి

వర్షాభావంతో..
ఎండిన పంటలు

ప్రజాశక్తి-కోటవురట్ల: మండల వ్యాప్తంగా తీవ్ర వర్షాబావ పరిస్థితులతో రైతాంగం అల్లడుతోంది. ప్రధానంగా తాండవ కాలువ పరిధిలో పంటలు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. మండలంలో అత్యధికంగా పాములవాక, నీలిగుంట గ్రామాల్లో తీవ్ర స్థాయిలో పంటలు దెబ్బతిన్నాయి. మండలంలోని పలు గ్రామాలలో చెరువులు అడుగంటి దర్శనమిస్తున్నాయి. మండల వ్యాప్తంగా సుమారు 100 ఎకరాలలో పంటలు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిని సరోజిని తెలిపారు. ప్రస్తుతం తాండవ కాలువ నీరు సరఫరా కాక పోవడంతో బోరు బావులపై రైతాంగం ఆధారపడ్డారు.

ఆలయాల నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి-గొలుగొండ:ప్రస్తుతం గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని టీటీడీ అసిస్టెంట్ ఇంజనీర్ మురళీకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని ఏఎల్ పురం గ్రామంలో కామాక్షి అమ్మవారి ఆలయ నిర్మాణానికి మార్కింగ్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం అన్ని గ్రామాల్లో ఆలయాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ జి.నవీణ్, వై.దినేష్, ఎం.అజయ్, వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, ఎంపిటిపి చింతల బుల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మురళీకృష్ణ

డిసిసిబి బ్రాంచ్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మున్సిపాలిటీలోని రామారావు పేటలో రూ.53లక్షలతో నూతనంగా నిర్మించిన డిసిసిబి బ్రాంచ్ కార్యాలయాన్ని బుధవారం డిసిసిబి చైర్మన్ కోలా గురువులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాంక్‌లలో అవసరమైన రైతు రుణాలు అందజేస్తున్నామన్నారు. బ్యాంక్ పరిధిలోని ప్రజలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి హయాంలో డిసిసిబి బ్యాంకులు మరింత అభివృద్ది చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, మున్సిపల్ చైర్‌పర్శన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, ఎంపిపి సుర్ల రాజేశ్వరి, మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిసిసిబి ఛైర్మన్ కోలా గురువులు

ఆలయానికి విరాళం

ప్రజాశక్తి - చీడికాడ:మండలంలోని చినగోగాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ట చేశారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆలయానికి పైల ప్రసాదరావు సోదరుడు పైల నాయుడు రూ. 50వేల విరాళం అందజేశారు. మాడుగుల నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ఆల యానికి 20వేలు విరాళం ఆలయ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ అద్దిపల్లి చిన్న అప్పారావుకి అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అద్దేపల్లి ముత్యాలు నాయుడు, గొర్లె రాజబాబు, మాజీ వైస్ సర్పంచ్ పడాల అప్పలనాయుడు, పడాల కన్నం నాయుడు, మాజీ ఎంపీపీ పోతల రమణమ్మ, మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతల చిన్నాయిడు, పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నగదును ఇస్తున్న నేతలు

'వైసిపి పాలనలో పేదలకు లబ్ధి'

ప్రజాశక్తి-కోటవురట్ల:మండలంలోని బోడపాలెం గ్రామంలో జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పై గ్రామస్తులకు వివరించారు. అనంతరం గ్రామంలో రామాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. స్థానిక సర్పంచ్ ఎరుకు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎంపీపీ అప్పలనాయుడు, జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, వైస్ ఎంపీపీ దత్తుడు రాజు పాల్గొన్నారు.

గొలుగొండ: అభివృద్ధి సంక్షేమం కోసం మళ్లీ సిఎం జగన్‌ను గెలిపించుకోవాలని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు కోరారు. మండలంలోని గుండుపాల పంచాయతీ కొత్తూరు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి గజ్జలపు మణికుమారి, వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ పాల్గొన్నారు.

మాడుగుల: వైసీపీ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని వైస్ ఎంపీపీ రాజా రామ్ అన్నారు. మండలంలోని జాలంపల్లి గ్రామ సచివాలయ పరిధిలో పల్లెకు పోదాం రా, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మాట్లాడారు. నియోజకవర్గ పరిశీలకులు ఉరిగిటి అప్పారావు, జడ్పిటిసి కిమిడి రమణమ్మ, సర్పంచ్ గణతూరు దారా మల్లేశ్వరి, పంచాయతీ సెక్రటరీ జగన్నాధరావు పాల్గొన్నారు.

గొలుగొండ:మేలు చేసే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత కోరారు. కృష్ణదేవిపేట పంచాయతీలో ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపిపి మణికుమారి, సచివాలయల కన్వీనర్ పాణిశాంతారావు, వైస్ ఎంపిపి ఆదినారాయణ, ఎంపిడిఒ డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి:మండలంలోని చందనాడలో ఏపీకు జగనే సీఎం ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం వద్ద పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీని పార్టీ మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ ఆవిష్కరించారు. నాయకులు సూరకాసుల గోవింద్, పల్లా చిన్నబ్బాయి, గొర్ల బాబురావు తదితరులు పాల్గొన్నార.

అనకాపల్లి : మండలంలో కొత్తూరు గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథులుగా ఎపి ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపిపి గొర్లి సూరిబాబు, జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ బివి.సత్యవతి, వైసిపి మండల అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద పాల్గొని మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్‌పి కో ఆప్షన్ సభ్యులు పెతకంశెట్టి శివ సత్యనారాయణ జోసఫ్, సర్పంచ్ సప్పరపు ప్రసన్న లక్ష్మి వరహాలబాబు, వైస్ ఎంపీపీ విల్లూరి కుమారి చంద్రశేఖర్, ఎంపీటీసీ వెలుగుల లక్ష్మి మురుగుర్తి సంతోషి కుమారి, వైస్ సర్పంచ్ అనపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలోని చౌడపల్లి గ్రామంలో ఎపికి జగన్ ఎందుకు రావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. వైసిపి మండల శాఖ అధ్యక్షుడు దేశం శెట్టి శంకర్రావు ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గండి బోయిన వెంకట్, కోన బుజ్జి, జెడ్ పి టి సి లాలం రాము, జెడ్‌పి కో ఆప్షన్ సభ్యుడు నర్మల కుమార్, నాయకులు పాల్గొన్నారు.

సీతమ్మధార : 26వ వార్డు జగ్గారావు బ్రిడ్జి సచివాలయం పరిధిలో ఎపికి జగనే ఎందుకు కావాలంటే. కార్యక్రమంలో ఆ వార్డు వైసిపి అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మి పాల్గొని ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. వార్డు పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. మాజీ కార్పొరేటర్ బులుసు జగదీశ్వరరావు, పాండవ శ్రీనివాసరావు, శేషు, సుశీల పాల్గొన్నారు.

గాజువాక: జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. బుధవారం వడ్లపూడి సచివాలయంలో ఎపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. వార్డ్ ఇన్‌ఛార్జి కోమటి శ్రీనివాస్, బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు, కోమటి రమాదేవి, జెర్రిపోతుల ఈశ్వరరావు, బోండా గోవిందరాజు, శీరపు పాపారావు, వడ్లపూడి ఈశ్వరరావు, ఆడారి శ్రీను, దాక కృష్ణ, ప్రగడ శ్రీనివాస్, కాండ్రేగుల రమణ, కాండ్రేగుల కనకలక్ష్మి, బుగిడి రామలక్ష్మి, శ్రీను, అర్జీ అప్పలరాజు, రాంబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆరిలోవ : 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం వార్డులోని జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం కాలనీలో ఎపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి తూర్పు సమన్వకర్త, ఎంపి ఎంవివి సత్యనారాయణ పాల్గొని. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పనుల వివరాలతో కూడిన బోర్డును ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో వైసిపి వార్డు ఇన్‌చార్జ్ కెల్ల సత్యనారాయణ, నాయకులు పిల్లి వీర్రాజు, బేత దుర్గారావు, ఫారెస్టు డైరెక్టర్ వనం వరలక్ష్మీ, కె.శిరీషా, వెంకట రెడ్డి పాల్గొన్నారు.

అనకాపల్లిలో...

మాడుగులలో..



సీతమ్మధారలో..

మాట్లాడుతున్న ధర్మశ్రీ

బస్సు యాత్రను జయప్రదం చేయాలి

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

ప్రజాశకి-రావికమతం:చోడవరం నియోజకవర్గంలో డిసెంబర్ 5న జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యుల కరణం ధర్మశ్రీ అన్నారు. మండల కేంద్రంలో ముక్కా మహాలక్ష్మి నాయుడు ఇంటి వద్ద బుధవారం ఏర్పాటు చేసిన రావికమతం మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 5న రోలుగుంటలో ప్రారంభం అయ్యే బస్సు యాత్ర సాయంత్రం మూడు గంటలకు వడ్డాది చేరుకొని భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీల నుంచి భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, తరలి రావాలని ఆయన సూచించారు. చోడవరం నియోజకవర్గం జిల్లాలో ఒక మోడల్‌గా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, ఎంపీపీ పైల రాజు, మండల కన్వీనర్ జగ్గారావు, సత్యదేవ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టన ఏపి భూ హక్కుల చట్టం(యాక్టు 27/2023)ను వెంటనే రద్దు చేయాలని నిరసిస్తూ బుధవారం నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావాడ సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ చట్టం ప్రకారం సిరాస్తి హక్కుల కోసం రెవెన్యూ ట్రిభ్యునలును ఆశ్రయించాల్సి ఉంటుందన్నారు. మండల స్థాయి టైటిల్లింగ్ అధికారి నమోదు చేసిన భూ హక్కులు పై జిల్లా స్థాయి రెవెన్యూ ట్రిబ్యునల్‌లో అప్పీల్ చేయాల్సి ఉంటుందన్నారు. రెండు సంవత్సరాలలోపు ఈ వివాదాలపై అభ్యతరం తెలపాలన్నారు. నిరక్షరాస్యులు ఎక్కువగా ఉంటే గ్రామీణ ప్రజలు నష్టపోతారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఈ చట్టం అమలులో లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లోకా లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి -కోటవురట్ల: మండల కేంద్రంలో బుధవారం తహసిల్దార్ జానకమ్మ ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలి వద్ద మానవహారం నిర్వహించి ఓటు ప్రాధాన్యతపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటు సామాన్యుల పాలిట వజ్రా యుధమన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. డిసెంబర్ 9 వరకు ఓటు నమోదుకు చివరి తేదీ అని, అర్హత కలిగిన వారంతా నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ చంద్రశేఖర్, ఈవో పిఆర్‌డి భానుజీరావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొండబాబు, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చెత్త బుట్టలను అందజేస్తున్న జెడ్‌పిటిసి గిరిబాబు

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి-గొలుగొండ: గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద చెత్త చేకరణ బుట్టలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తడి చెడ్డ పొడి చత్త వేరుగా వేయాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, ఈఒపిఆర్‌డి రఘురాం, వైస్ ఎంపిపి ఆదినారాయణ పాల్గొన్నారు.

రంగులు వెదజల్లుతూ సైనికులు విన్యాసాలు



పడవల్లో సైనికుల విన్యాసాలు

అదిరిన విన్యాసాలు

నేవీ రిహార్సల్స్‌లో భాగంగా బుధవారం విశాఖ తీరంలో నిర్వహించిన డెమో విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. యుద్ధ వాతావరణాన్ని తలపించేలా యుద్ధ ట్యాంకులు మోత మోగించాయి. రంగులు వెదజల్లుతూ చేపట్టిన విన్యాసాలు అలరించాయి. చిన్నలు, పెద్దలు వీటిని ఆసక్తిగా తిలకించారు.

ఎగిసి పడుతున్న రంగులు

శత్రువులను మట్టు బెడుతూ...

ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా రైతు పక్షోత్సవాలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యాన నవంబర్ 16 నుంచి 30 వరకు శ్రీకాకుళం జిల్లాలో రైతు పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు సన్మానం, స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాల మంజూరు పత్రాలను వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్, బ్యాంక్ ఆఫ్ బరోడా విశాఖపట్నం రీజనల్ మేనేజర్ పిఎం పధాన్ ద్వారా అందజేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా విశాఖపట్నం రీజియన్‌లో ఇప్పటి వరకు రూ.25.64 కోట్ల రుణం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం శాఖ చీఫ్ మేనేజర్ దీపక్ రాజేంద్ర, ప్రయారిటీ సెక్టార్ ఇన్‌ఛార్జి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గున్నెంపూడిలో పల్లె నిద్ర

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట: మండలంలోని గున్నెంపూడిలో బుధవారం పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చకర్ల హరిణి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు

లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న అనిత

ప్రజాశక్తి -నక్కపల్లి: బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. నక్కపల్లిలో ఆమె స్వగృహంలో బుధవారం నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి గడపకు లబ్ధి చేకూరే విధంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. డిసెంబర్ మొదటి వారంలో లోకేష్ పాదయాత్ర ఉంటుందని, ప్రతి గ్రామం నుండి వందలాది కార్యకర్తలు కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, అమల కంటి అబద్ధం, లాలం కాశీ నాయుడు, ఏజర్ల వినోద్ రాజు, కురందాసు నూకరాజు, గింజాల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి, తుంపాల నాగేశ్వరరావు, గుర్రం రామకృష్ణ, కందుల వెంకటేశ్వరరావు, అయినంపూడి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, బిసి ఫెడరేషన్ చైర్మన్ కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు బుధవారం నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామంలో భవిష్యత్ గ్యారంటీ...బిసి పోరు బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి యాత్ర సాధికారత రాష్ట్ర కన్వీనర్ ఒనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన వెంటనే 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు ఉన్న ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందిస్తామన్నారు.

నర్సీపట్నంలో పోరు బాటలో పాల్గొన్న నాయకులు

కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంత మందికి ఒక్కొక్కరికి సంవత్సరానికి 15000 రూపాయలు ఇస్తారన్నారు. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితమన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాత సాధికారత రాష్ట్ర కమిటీ సభ్యులు నేల్లి యామాలయ పలువురు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.